జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
నల్లగొండ
సూర్యాపేట - యాదాద్రి భువనగిరి
శనివారం 15-3-2025 www.prajajyothinews.com పేజీలు : 10



## రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు





**గరిడేపల్లి,మార్చి 13(ప్రజా జ్యోతి):** రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలైన సంఘటన సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం అప్పన్న పేట గ్రామంలో చోటు చేసుకుంది. ఎస్ఐ చలికంటి నరేష్ తెలిపిన వివరాల ప్రకారం గ్రామ శివారులో జాతీయ రహదారిపై గురువారం అర్ధరాత్రి సమయంలో నేరేడుచర్లకు చెందిన పారేపల్లి శ్రీను, మహేందర్ లు వారి బైక్ పై హుజూర్ నగర్ కి వెళ్తుండగా ముందుగా వెళుతున్న ట్రాక్టర్ డ్రైవర్ ఆకస్మాత్తుగా బ్రేక్ వేయడంతో వెనక వస్తున్నా బైకు ట్రాక్టర్ టక్కుకు వెనుక భాగం తగిలి బైక్ పై ఉన్న ఇరువురికి తల,కాళ్ళు, చేతులకు గాయాలయ్యాయి అన్నారు.స్థానికుల సహాయంతో ఇరువురిని అంబులెన్స్ లో హుజూర్ నగర్ హాస్పిటల్ కి తరలించారు. బాధితుడు శ్రీను మామ బత్తిని లక్ష్మినర్సు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ నరేష్ తెలిపారు.




జిల్లా వ్యాప్తంగా హోలీ పర్వ దినాన్ని శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. పలు గ్రామాల్లోని వీధులన్నీ హరివిల్లులను తలపించాయి. మనుషులు, వాహనాలు, రహదారులు సైతం రంగుల మయమయ్యాయి. ఉదయం నుంచే ఉరకలేసిన ఉత్సాహంతో వయస్సుతో నిమిత్తం లేకుండా అన్ని వర్గాల ప్రజలు రంగులు తీసుకొని వీధుల్లోకి వచ్చారు. కుర్ర కారు హుషారుగా బైకులపై షికారు చేస్తూ రంగులను చల్లుకున్నారు.

లోపలి పేజిల్లో...


## జన చైతన్యమే జనసేన ఆశయం

### ఘనంగా జనసేన ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



4 లో..

**గరిడేపల్లి,మార్చి 13 (ప్రజా జ్యోతి):** జన చైతన్యమే జనసేన ఆశయమని జనసైనికులు అన్నారు.శుక్రవారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి, పొనుగోడు గ్రామాలలో జనసేన 12 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ పేదల పక్షాన నిలిచి,వారి సమస్యలపై సాగించిన పోరుకు ఫలితంగానే జనసేన పార్టీకి అపూర్వ ఆదరణ లభిస్తుందన్నారు.తెలంగాణ రాష్ట్రంలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో జనసేన పార్టీ తరపున అభ్యర్థులను నిలబెట్టి పార్టీ బలోపేతానికి కృషి చేస్తామన్నారు. అనంతరం రహదారిపై ర్యాలీ నిర్వహించి,కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు.



## వైభవంగా ముప్పారం శ్రీ వెంకటేశ్వర స్వామికళ్యాణం

9 లో..

- పెద్ద ఎత్తున్న పాల్గొన్న చుట్టు పక్కల గ్రామాల ప్రజలు

## ప్రభుత్వ వైఫల్యాలు బయటపడతాయని

# గొంతు నొక్కే ప్రయత్నం చేస్తున్నారు

### జగదీష్ రెడ్డి సస్పెన్షన్ కు నిరసనగా భారీ ర్యాలీ





**మిర్యాలగూడ, మార్చి 14,( ప్రజాజ్యోతి):** ప్రభుత్వ వైఫల్యాలు బయటపడతాయి అన్న భయం తోనే మాజీ మంత్రి టిఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి పై సస్పెన్షన్ వేటు వేశారని మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహారెడ్డి, చింత రెడ్డి శ్రీనివాస్ రెడ్డి లు అన్నారు. జగదీష్ రెడ్డి సస్పెన్షన్ కు నిరసనగా బి ఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు శుక్రవారం మిర్యాలగూడ పట్టణంలో బి ఆర్ ఎస్ శ్రేణులు రెడ్డి కాలనీలోని పార్టీ కార్యాలయం నుండి అంబేద్కర్ విగ్రహం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 420 హామీలతో ప్రజలను మభ్యపెట్టి గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమాన్ని విస్మరించిందన్నారు. హామీలను గాలికి వదిలేసి కమిషన్లు,ఢిల్లీకి పంపే మూటలపైనే దృష్టి సారించింది అన్నారు. అధికారం అండతో ప్రజా సమస్యలపై ప్రశ్నించే ప్రతిపక్షాల గొంతు నొక్కాలని చూస్తున్నాయని అన్నారు. ఇది ప్రజా పాలన కాదని నియంతృత్వ పాలనని ఎద్దేవా చేశారు. ఒక్క గొంతు నొక్కినంత మాత్రాన తమ పోరాటం ఆగదన్నారు. ప్రజా సమస్యలపై ప్రభుత్వ వైఫల్యాల పై సభలో, బయట నిలదీస్తూనే ఉంటామని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ విధానాన్ని ప్రజలు గమనిస్తూనే ఉన్నారని, ప్రజాక్షేత్రంలో వారికి తగిన బుద్ధి చెబుతారని అన్నారు ఈ కార్యక్రమంలో ఎండి. మోసిన్ అలీ, ధనావత్ చిట్టిబాబు నాయక్, ఎడవెల్లి శ్రీనివాస్ రెడ్డి, అన్న బీమోజు నాగార్జున చారి, బాలాజీ నాయక్, చిర్ర మల్లయ్య యాదవ్, మగ్దూం పాషా, సాదినేని శ్రీనివాసరావు, ఎండి షోయబ్, ఆంగోత్ హాథిరామ్, యర్రమళ్ళ దినేష్, వినోద్ నాయక్, నల్లగంతుల నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

## మానాయికుంట ఎక్స్ రోడ్డు నుండి వలిగొండ(ఎన్ హెచ్)

# కోటమర్తి స్టేజి వరకు బిటి రోడ్డు శంకుస్థాపన

### ప్రారంభకులు తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు



**అడ్డగూడూర్ మార్చి 14(ప్రజా జ్యోతి)** అడ్డగూడూరు మండలం మానాయికుంట ఎక్స్ రోడ్ నుండి వయ గట్టుసింగారం ధర్మారం కోటమర్తి స్టేజి వలిగొండ ఎన్ హెచ్ సి ఆర్ ఆర్ నిధులు 9 కోట్లతో మంజూరైన బీటీ రోడ్డుకు సంబంధించిన శంకుస్థాపన కార్యక్రమాని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు ప్రారంభించారు, , ఈ రోడ్డు వలన గట్టుసింగారం ధర్మారం కోటమర్తి ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని ఈ రోడ్డు శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్నందుకు అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. కొన్ని సంవత్సరాల కలను సహకారం చేసినటువంటి కాంగ్రెస్ ప్రభుత్వానికి ఈ మూడు గ్రామాల ప్రజలు ఎప్పటికి రుణపడి ఉంటారని అన్నారు ఎన్నో ఏళ్ల కల సహకారం అయిందని మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ఉత్తంకుమార్ రెడ్డి, సహాయ సహకారాలతో అడ్డగూడూరు మండల లోని అనేక గ్రామాలకు రోడ్లను సాంక్షన్ చేసుకున్నట్లుగా తెలిపారు అదే విధంగా మానాయికుంట నుంచి జానకిపురం గ్రామం వరకు రోడ్డు పనులు చురుగ్గా సాగుతున్నాయని అది కూడా త్వరలోనే పూర్తవుతుందని అన్నారు. ఈ ప్రాంత బిడ్డగా అత్యధిక మెజార్టీతో గెలిపించిన ప్రజలందరికీ రుణపడినని ఆయన తెలిపారు. గత పాలకులు కమిషన్ల కోసమే పనిచేశారు కానీ ఈ ప్రాంత పుట్టిన వాడిని కాబట్టి ప్రభుత్వంతో కొట్లాడి అనేక సంక్షేమ కార్యక్రమాలను చేపట్టడం జరిగిందని అదేవిధంగా మా నాయకుంట వాగులో చెక్ డ్యామ్ త్వరలో కట్టించి తీరుతామని బిక్కేరు వాగులో చెక్ డ్యామ్ లో నిర్మాణంతో పాటుగా ఉత్తంకుమార్ రెడ్డి సహాయక సహకారాలతో నీటిని వదిలినట్లుగా ఆయన తెలిపారు. గత పాలకుల కాలంలో బిక్కేరు వెంబడి ఉన్న గ్రామాలు కరువును చూశాయని అలాంటి సందర్భాలు ఇప్పుడు చాలా తక్కువగా ఉన్నాయని ఆయన అన్నారు. కొంతమంది అవగాహన లేకుండా తప్పుడు ప్రచారం చేస్తున్నారని వారికి మాటలను ప్రజలు నమ్మి మోసపోవద్దని ఈ సందర్భంగా తెలియజేశారు. పార్టీలో కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు భవిష్యత్తు ఉంటుందని అన్నారు. ఇట్టి కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి ఈ నరసింహులు మరియు ఏఈ, డి ఈ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నిమ్మన గోటి జోజి , టిపిసిసి రాష్ట్ర నాయకులు ఇటుకల చిరంజీవి, బాలెంల సైదులు, మోత్కూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నర్సిరెడ్డి డైరెక్టర్లు బాలె%శీ%ల విద్యాసాగర్, చిత్తలూరి సోమయ్య, పిఎసిఎస్ వైస్ చైర్మన్ చెడ చంద్రయ్య, సీనియర్ నాయకులు కేసారపు శ్రీనివాస్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు దేశాబోయిన వీరయ్య, కడారి శ్రీశైలం, తారల శ్రీశైలం, కడారి శ్రీను, కడారి నాగరాజు, పార్టీ మహిళా నాయకురాలు దాసరి వీరలక్ష్మి, వినోద,బొమ్మగాని అంజమ్మ వివిధ గ్రామాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## హామీలను నిలబెట్టుకోవడంలో

# కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

### మోర్తాల వెంకటరెడ్డి

### గుంతకండ్ల జగదీష్ రెడ్డి సస్పెన్షన్ కు నిరసనగా దిష్టిబొమ్మ దగ్ధం



**చింతలపాలెం మార్చి 14 (ప్రజా జ్యోతి) :** మాజీ మంత్రి గుంతకండ్ల జగదీష్ రెడ్డి ను శాసనసభ నుంచి సస్పెన్షన్ కు నిరసనగా చింతలపాలెం మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. ఈ సందర్భంగా మాజీ మండల అధ్యక్షులు మోర్తాల వెంకటరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా పాలన ప్రభుత్వం ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవడంలో విఫలమైందని శాసనసభ సాక్షిగా ప్రజలకు వివరిస్తున్నారన్న భయంతో తెలంగాణ శాసనసభ సమావేశాల నుండి సూర్యాపేట శాసనసభ్యులు గుంతకండ్ల జగదీష్ రెడ్డిను సస్పెండ్ చేయడం అనైతికమైన చర్యని అన్నారు. ప్రభుత్వం ప్రతిపక్షాల గొంతు నొక్కే ప్రయత్నం చేస్తుందని, ఇప్పటికైనా తప్పు ఒప్పుకొని సస్పెన్షన్ ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ పోల్నేడి శ్రీనివాస్ యాదవ్, మండల పార్టీ అధికార ప్రతినిధి ఉసిరికాయల వెంకట్ గౌడ్, హుజూర్నగర్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ నాయకులు మోర్తాల నాగిరెడ్డి, గోపిరెడ్డి శివారెడ్డి, ఉప్పలపాటి నరేష్, రామ బాలాజీ, పల్లా శ్రీనివాస్, పెద్ద సైదులు, బోరెడ్డి వెంకటరెడ్డి, ఉసిరికాయల గోవిందు, గంధం హనుమంతరావు, భూక్య శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్యవైశ్య ఆధ్వర్యంలో హోలీ సంబరాలు



**రామన్నపేట మార్చి14(ప్రజా జ్యోతి).** రామన్నపేట పట్టణ కేంద్రంలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో కొంపెల్లి ఈశ్వరయ్య బాయి వద్ద హోలీ సంబరాల్లో పెద్దలు చిన్నారులు యువతి యువకులు మహిళలు ఘనంగా హోలీ సంబరాలు నిర్వహించుకున్నారు అనంతరం వనభోజనాలు చేసి చిన్నారులతో ఆటపాటలతో సంబరాలను నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో కొంపెల్లి విజయానందం, కొంపెల్లి సురేష్ సుమలత, తమ్మిశెట్టి సతీష్ జ్యోతి, ఉప్పు ఈశ్వరయ్య నిర్మల, ఉప్పు ప్రకాష్ విజయలక్ష్మి, కొంపెల్లి నరసయ్య లక్ష్మి, షీలా నాగభూషణం వందన, కొత్త మాసు మధుసూదన్ శోభ రాణి , కొత్త మాసు నవీన్ భవాని, కొత్త మాసు శ్రీనివాస్ స్వాతి, తమ్మిశెట్టి సందీప్ సాగరిక, తడకమళ్ళ వేణు సంపూర్ణ, సాయి అనూష, ఉప్పు శ్రీనివాస్ సరిత, తాడశెట్టి బాలరాజు పద్మ, , కంశెట్టి రాధా కిషన్ రాణి, కంశెట్టి శేఖర్ కవిత, కంశెట్టి రాంబాబు, మాధవి, కొత్త మాస కృష్ణమూర్తి భారతమా, బొలసాని మదనయ్య నిర్మల, కొంపెల్లి వెంకన్న నీరజ, కొంపెల్లి రాము మౌనిక, నారాయణ బాలరాజు మనీ, శివకోటి సతీష్ దివ్య, ఉప్పు వెంకన్న సరిత, కొంపెల్లి సింధు నవ్య, రమ్య, ఉష, దివ్య, ఘనంగా చిన్నారులు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని సంబరాలను నిర్వహించుకున్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి సిపిఎం పోరుబాట

### సిపిఎం మండల కార్యదర్శి యాకుబ్



**గరిడేపల్లి,మార్చి 13(ప్రజా జ్యోతి):** ప్రజా సమస్యల పరిష్కారానికి సిపిఎం పోరుబాట నిర్వహిస్తున్నట్లు సిపిఎం మండల కార్యదర్శి యాకుబ్ తెలిపారు. శుక్రవారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం కీతవారిగూడెం గ్రామంలో జుట్టుకొండ కలమ్మ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 12 నుండి 30 వరకు సిపిఎం పోరుబాట నిర్వహించనున్నామని ఆయన తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లు,అర్హులైన వారికి పింఛన్లు,రేషన్ కార్డులు,ధరణి సమస్యలు,కళ్యాణ లక్ష్మి పెంపు,తదితర సమస్యలతో పాటు గ్రామంలో ఎదుర్కొంటున్న మంచినీటి సమస్య,డ్రైనేజీ సమస్య ఇతరత్రా సమస్యల్ని తెలుసుకొని వాటి పరిష్కారం కోసం సంబంధిత కార్యాలయాల ముందు ధర్నాలు నిర్వహించనున్నామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం మహాలక్ష్మి పథకం కింద మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం తప్ప ఏ ఒక్క హామీని పూర్తి స్థాయిలో అమలు చేయలేదని ఇంకా అనేక హామీలు ఆరు గ్యారెంటీలు అమలుపై దాటవేత ధోరణితో వ్యవహరిస్తున్నారని అన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ముందుగా గ్రామ పంచాయతీ కార్యాలయంలో అధికారులకు వినతి పత్రాలు ఇచ్చి తరవాత తహ సిల్దార్ కి అందజేస్తామన్నారు. ఈ సమావేశంలో సీనియర్ నాయకులు తుమ్మల సైదయ్య,దోసపాటి భిక్షం,బీ శ్రీనివాస్, కేనాల సోమయ్య, అంబటి బిక్షం,మాజీ సర్పంచ్ ఏమోగాని వెంకటేశ్వర్లు, అర్జున్,రాయిరాల శ్రీనివాస్, మండవ నారాయణ,పటాన్ మై,జుట్టుకొండ కలమ్మ పాల్గొన్నారు.

## రాష్ట్ర మాజీ అధ్యక్షులు చేతుల మీదుగా ఉప్పుల సోమయ్య యాదవ్ కు ఘన సన్మానం

**పెన్ పహాడ్ మార్చి 14 (ప్రజా జ్యోతి):** మండల పరిధిలోని మాచారం గ్రామానికి చెందిన తెలంగాణ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఉప్పుల సోమయ్య యాదవ్ ను మండల పార్టీ ప్రధాన కార్యదర్శి రాయిరాల వంశీ ఆధ్వర్యంలో గురువారం రాత్రి హైదరాబాదులోని ఎన్టీఆర్ భవన్లో తెలంగాణ టిడిపి రాష్ట్ర మాజీ అధ్యక్షులు బక్కని నర్సింహులు శాలువా కప్పి బుకేను అందించి ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా నర్సింహులు మాట్లాడుతూ మహారాష్ట్రలో బాబ్లీ ప్రాజెక్ట్ అక్రమ కట్టడాన్ని నిరసిస్తూ ఆనాడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేసిన నిరసనలో భాగంగా ఢిల్లీలో ధర్నా చేస్తున్న సందర్భంగా సోమయ్య యాదవ్ పాల్గొని అరెస్టయ్యారని అప్పటినుండి ఇప్పటివరకు కూడా పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తున్న సీనియర్ నాయకుడని కొనియాడారు అందుకే హైదరాబాద్ ఎన్టీఆర్ భవన్ కి



నాయకులతోపాటు రప్పించి ఈ చిన్నపాటి సన్మానాన్ని నిర్వహించినట్లు ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి కారింగుల శైలజ, మండల కార్యదర్శి రాయిరాల వంశీ,నాయకులు వాస రామస్వామి, వాస జాను, పుట్ట సైదులు, చింత ముత్తయ్య, రణపంగ వెంకన్న, చనగాని మల్లయ్య, ధారావత్ రవినాయక్, పెద్దపోలు వినోద్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## యాపిల్ సాగుపై రైతులు అవగాహన పెంచుకోవాలి

### మార్కెట్ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి



**హాలియా,మార్చి14(ప్రజా జ్యోతి)** యాపిల్ సాగుపై రైతులు అవగాహన పెంచుకోవాలని హాలియా మార్కెట్ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. శుక్రవారం రంగారెడ్డి జిల్లా కందుకూరు మండలం పులిమామిడి గ్రామంలో యాపిల్ సాగును ఆయన పరిశీలించారు. వ్యవసాయాన్ని నమ్ముకున్న రైతులు కొత్త పంటలపై ఆలోచించాలన్నారు. ప్రత్యామ్నాయ పంటలు... ఆదాయం ఆదాయం చేకూర్చే పంటల సాగుపై కొందరు అన్నదాతలు దృష్టి సారించాలన్నారు. వరి మొక్కజొన్న ప్రతి పంటలతో శ్రమ ఎక్కువ, ఫలితం తక్కువ వస్తుండడంతో లాభాలు పొందే ఇతర పంటల వైపు రైతులు మొగ్గుచూపాలన్నారు. సాగు చేసిన కాశ్మీర్ యాపిల్ బేర్ సాగు రైతులు ఆకర్షించాలన్నారు. సేంద్రీయ పద్ధతిలో సాగు చేస్తూ లాభాలను ఆకర్షించాలన్నారు. కొత్తగా సాగు చేసే పంట అధికారులు,ఇతర జిల్లాలకు చెందిన రైతులతో కలిసి సాగు వివరాలు తెలుసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఆయన వెంట మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బైకాని లక్ష్మయ్య యాదవ్,కోటా నాగిరెడ్డి, నాగరాజు,హనుమంత రెడ్డి, సైదులు ఉన్నారు.

## నార్కెట్ పల్లి మండల వ్యాప్తంగా అంబరాన్ని అంటిన హోలీ సంబరాలు

**నార్కట్ పల్లి, మార్చి14 (ప్రజా జ్యోతి):**



మండల వ్యాప్తంగా హోలీ సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. నార్కట్ పల్లి మండల కేంద్రంలో మాజీ జెడ్పిటిసి దూదిమెట్ల సత్తయ్య యాదవ్ ఆధ్వర్యంలో మునుగోడు రోడ్డు నుండి అమ్మనబోలు రోడ్డు వరకు హోలీ ర్యాలీ తీసి రంగులు జల్లి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం సత్తయ్య మాట్లాడుతూ వసంత రుతు శోభను వర్ణమయంగా స్వాగతం పలికే రమ్యమైన రంగుల హోలీ పండుగ ప్రకృతిలో వెలువైతే వారణాసిత్రానికి సంకేతంగా ఈ మనోభాగ్యమైన వేడుకను నిర్వహించుకుంటారని ఆయన అన్నారు. జీవితం అంటే ఎన్నో సంఘటనలు సందర్భాల కదంబం ప్రతి అంశానికి ఒక రంగుని ఆపాదిస్తే జీవనం హరివిల్లు అవుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు లింగాల రాములు,దూదిమెట్ల వెంకన్న,తెలుసూరి నరసింహ,చిలుక శీను,బొబ్బిలి మధు,జాల శివ. బోద చంద్రశేఖర్, ముక్కిరి మహేష్,నడింపల్లి రమేష్,తదితరులు పాల్గొన్నారు.

## షఫీ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు



**మిర్యాలగూడ, మార్చి 14, (ప్రజాజ్యోతి):** పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందును సబ్ రిజిస్టర్ కార్యాలయ అధికారి ఎండి షఫీ ఆధ్వర్యంలో శు క్రవారం సాయంత్రం తన నివాసం వద్ద ఏర్పాటు చేశారు. ఇఫ్తార్ అనంతరం ముస్లిం సోదరులకు విందును ఏర్పాటు చేశారు. మిర్యాలగూడ పట్టణంకు చెందిన ముస్లిం మత పెద్దలు, వివిధ మసీద్ కమిటీల అధ్యక్షులు, పెద్ద సంఖ్యలో ముస్లిం సోదరులు తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో ముఫ్తి రియాజ్, మౌలానా వలివుల్లా, ముఫ్తి జావీద్, అతికుర్రహ్మాన్, మహమ్మద్ అలీ, మహమ్మద్ ఫజల్, మహమ్మద్ ఫరూక్, షేక్ జావిద్, షేక్ ఇస్మాయిల్, షేక్ ఎజాస్, మహమ్మద్ ఫెరోజ్ మహమ్మద్ అర్షద్, అమీర్, ఖాజా, ఖలీద్, సమీ ఖాద్రి, మాజీ కౌన్సిలర్ సలీం, మొయిజ్, గయాస్, యూనస్ పాల్గొన్నారు.

## ఇఫ్తార్ విందులు సోదర భావాన్ని పెంపొందిస్తాయి

### టిడిపి మండల పార్టీ ఉపాధ్యక్షుడు షేక్ అలీ సాహెబ్

**పెన్ పహాడ్, మార్చ్ 14 (ప్రజా జ్యోతి):**



పవిత్ర రంజాన్ మాసంలో ఇఫ్తార్ విందులు హిందూ, ముస్లింల మధ్య సోదర భావాన్ని పెంపొందిస్తాయని టిడిపి మండల పార్టీ ఉపాధ్యక్షుడు షేక్ అల్లి సాహెబ్ అన్నారు. ముస్లిం సోదరులకు అల్లి సాహెబ్ ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ముందుగా ముస్లిం సోదరులకు పండ్లు ఇచ్చి ఉపవాసం విడిపించారు. అనంతరం మజీద్ లో సామూహిక ప్రార్థనల్లో పాల్గొన్నారు. తర్వాత వారు దగ్గరుండి ముస్లిం సోదరులకు భోజనం వడ్డించారు. అనంతరం అల్లి సాహెబ్ మాట్లాడుతూ.. నెలవంక చూసినప్పటినుంచి ప్రారంభమయ్యే ఈ మాసంలో ముస్లిం సోదరులు కఠోరమైన ఉపవాస దీక్షలు చేపట్టి, అల్లా కృపకు పాత్రులవుతారన్నారు. రంజాన్ మాసంలో ముస్లింలు కఠినమైన ఉపవాస దీక్ష చేపట్టడం గొప్ప విషయమన్నారు. అన్ని మతాలు చెప్పేది ఒక్కటేనని, మనుషులంతా సోదర భావంతో ఉండాలన్నారు. రాబోయే రంజాన్ పర్వదినాన్ని ముస్లింలందరూ ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలన్నారు.

## సంతోషాల కేళీ..హోలీ

**హాలియా,మార్చి14(ప్రజా జ్యోతి):** హాలియా మున్సిపాలిటీలో సంతోషాల కేళీ... హోలీ సంబరాల్లో



చిన్నారులు బాలికలు బాలురు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఒకరికి ఒకరు రంగులు పూసుకుని హోలీ వేడుకలను శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. చిన్నారులు ఉత్సాహంగా ఉల్లాసంగా డాన్సులు ఆడి పాడుతూ నృత్యం చేస్తూ హోలీ శు భాకాంక్షలు తెలుపుకున్నారు. కులం మతం చిన్న పెద్ద తారతమ్యాలు లేకుండా ఆనందంగా జరుపుకునే గొప్ప పండుగని పలువురు పుర ప్రముఖులు హోలీ వేడుకల్లో పాల్గొని మాట్లాడారు. ప్రకృతి పరంగా జరుపుకునే గొప్ప పండుగని అన్నారు. హిందూ పురాణాల ప్రకారం ప్రహ్లాదుని చంపడానికి ప్రయత్నం చేసిన హిరణ్యకశ్యపుడు చెల్లెలైన హోలిక అనే రాక్షసి దహనానికి సంకేతంగా ఈ హోలీ సంబరాలు చేస్తారని చెప్పారు.

# సూర్యాపేట కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జగదీశ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం

### జగదీశ్ రెడ్డి శాసనసభ సభ్యత్వాన్ని రద్దు చేయాలి

**సూర్యాపేట టౌన్,మార్చి 14(ప్రజాజ్యోతి):**తెలంగాణ శాసనసభ దళిత స్పీకర్ గడ్డం ప్రసాద్ పై అసెంబ్లీలో అనుచితంగా వ్యాఖ్యలు చేసిన మాజీమంత్రి సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీశ్ రెడ్డి శాసనసభ సభ్యత్వాన్ని రద్దు చేయాలని కోరుతూ టూరిజం కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సూర్యాపేట జిల్లా కేంద్రంలోని కొత్త బస్టాండ్ వద్ద శుక్రవారం సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు.ఈ సందర్భంగా పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ రెండు పర్యాయాలు మంత్రిగా పనిచేసిన జగదీష్ రెడ్డి హుందాతనంగా వ్యవహరించుకుండా స్పీకర్ ని అవమానించేలా సభా సాంప్రదాయాలు ఉల్లంఘించేలా వ్యాఖ్యలు చేయటం ప్రజాస్వామ్యంలో తగదన్నారు. సభను పక్కదారి పట్టించేలా వ్యవహరించిన జగదీశ్ రెడ్డి పై ఎథిక్స్ కమిటీ చర్యలు తీసుకుంటుందని తెలిపారు.దళిత స్పీకర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన జగదీశ్ రెడ్డి శాసనసభ్యులుగా ఉండే అర్హత లేదని



తక్షణమే దళితులకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.ప్రజా సమస్యలను ప్రస్తావించాల్సిన చట్ట సభలో ఒక ప్రజా ప్రతినిధిగా ఇలా వ్యవహరించడం సిగ్గుచేటు అన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గట్టు శ్రీనివాస్ గుప్తా,మాజీ కౌన్సిలర్లు షఫీ ఉల్లా,వెలుగు వెంకన్న,వల్దాస్ దేవేందర్,జ్యోతి కరుణాకర్,నిమ్మల వెంకన్న,నాయకులు డాక్టర్ ఊర రామ్మూర్తి యాదవ్,ముదిరెడ్డి రమణారెడ్డి,దొంతి రెడ్డి సైదిరెడ్డి,ఫారుఖ్,పిల్లల రమేష్ నాయుడు,పాలడుగు పరశురాములు,ధర్మా,తదితరులు పాల్గొన్నారు.

# జన చైతన్యమే జనసేన ఆశయం

### ఘనంగా జనసేన ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**గరిడేపల్లి,మార్చి 13(ప్రజా జ్యోతి):**

జన చైతన్యమే జనసేన ఆశయమని జనసైనికులు అన్నారు.శుక్రవారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి, పొనుగోడు గ్రామాలలో జనసేన 12 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదల పక్షాన నిలిచి,వారి సమస్యలపై సాగించిన పోరుకు ఫలితంగానే జనసేన పార్టీకి అపూర్వ ఆదరణ లభిస్తుందన్నారు.తెలంగాణ రాష్ట్రంలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో జనసేన పార్టీ తరపున అభ్యర్థులను నిలబెట్టి పార్టీ బలోపేతానికి కృషి చేస్తామన్నారు. అనంతరం రహదారిపై ర్యాలీ నిర్వహించి,కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో జనసైనికులు సుందరి గిరి,ప్రసాద్,సందీప్, చిలక సైదులు,సైదా పాషా, మణి వర్మ,బత్తిని మహేష్, కారింగుల అంజయ్య, సోమోజు నరసింహాహచారి,జంపాల సతీశ్,ఉల్లెందుల వీరబాబు,మామిడి కాశీ,గిరిశివ తదితరులు పాల్గొన్నారు.



# 400 ఎకరాల భూమిని వేలంపాట వేస్తే ఖబడ్దార్ : ఆర్. కృష్ణయ్య

**హైదరాబాద్,మార్చి14:**

గచ్చిబౌలిలోని యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్‌లో ఉన్న 400 ఎకరాల భూమిని వేలంపాట వేస్తే ఖబడ్దార్ అని బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు, ఆర్.కృష్ణయ్య ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఆల్ ఇండియా ఓబిసి స్టూడెంట్స్ అసోసియేషన్ జాతీయ అధ్యక్షుడు జి.కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో వివిధ విద్యార్థుల సంఘాలతో శుక్రవారం కాచిగూడలోని అభినందన హోటల్లో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆర్.కృష్ణయ్య హాజరై మాట్లాడుతూ.. ప్రజల ఆస్తులను రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎట్టి పరిస్థితుల్లో అమ్మరాదని, వేలంపాటలో పాల్గొని భూములు కొనుగోలు చేయరాదని, కొన్నవారు తిరిగి వారి దగ్గర నుండి స్వాధీనం చేసుకుంటామని హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు హామీలను నెరవేర్చడంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందని ఆరోపించారు. ప్రభుత్వ వేలం భూముల వేలం పాటలలో ఎవరు పాల్గొనరాదని విజ్ఞప్తి చేశారు. ఒకవేళ వేలంలో పాల్గొని భూములను కొనుగోలు చేస్తే, వారి దగ్గర నుండి విద్యార్థి సంఘాలతో కలిసి స్వాధీనం చేసుకుంటామని హెచ్చరించారు. ప్రభుత్వం వాగ్దానం చేసిన 2,324.05 ఎకరాలను హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి బదిలీ చేయాలని సూచించారు. రాష్ట్రంలో 295 గురుకుల హాస్టల్స్ ఉన్నాయని, వాటిలో ఒక్కటి కూడ సొంత భవనం లేదని, వెంటనే సొంత భవనాలను నిర్మించి ప్రభుత్వ నిజాయితీని చాటుకోవాలని డిమాండ్ చేశారు. భూముల విషయంపై రాష్ట్రపతి, ప్రధాన మంత్రికి త్వరలో ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు. భావితరాల కోసం ప్రభుత్వం కోరారు. ఈ కార్యక్రమంలో కోలా జనార్ధన్, మురలీకృష్ణ యాదవ్, శివ కుమార్ యాదవ్, డి.అభినీష్, నందగోపాల్, ఉదయ్ నేత, రాజు నేత, మణికంత, రవి యాదవ్, బాలస్వామి, తదితరులు పాల్గొన్నారు.

# హెూలీ వేడుకల్లో జర్నలిస్టులు



**సూర్యాపేట టౌన్,మార్చి 14(ప్రజాజ్యోతి):**ప్రతి ఒక్కరి జీవితం హోలీ రంగుల మాదిరిగా రంగుల మయం కావాలని జన విజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షులు గోగుల రమేష్ బాబు అన్నారు.శుక్రవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో జర్నలిస్టు మిత్రులతో కలిసి హోలీ సంబరాల్లో ఆయన పాల్గొని మాట్లాడారు.కులమతాలకు అతీతంగా యావత్ జాతి సంస్కృతి సాంప్రదాయాలను ప్రతిబింబించే విధంగా హోళీని జరుపుకుంటారని అన్నారు.ప్రతి ఒక్కరూ రసాయనాలతో కూడిన రంగులతో కాకుండా సహజ రంగులతో హోలీ ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని తెలిపారు.ఈ హోలీ వేడుకల్లో జర్నలిస్టులు బచ్చు పురుషోత్తం,ఉయ్యాల నరసయ్య,మల్లికార్జున్,దుర్గం బాలు,దోసపాటి అజయ్ తదితరులు పాల్గొన్నారు.

### వడదెబ్బతో మృతి చెందిన

# ఉపాధి కూలీ

## నర్సమ్మకు రూ.10 లక్షలు

## ఎక్స్ గ్రేషియా ఇవ్వాలి

**రాజపేట, మార్చి 14 (ప్రజా జ్యోతి):**రాజపేట మండలం సింగారం గ్రామానికి చెందిన బొల్లారం నర్సమ్మ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకంలో పనిచేస్తూ వడదెబ్బకు గురై చనిపోయినందుకు ప్రభుత్వము వెంటనే 10 లక్షల రూపాయల ఎక్స్ గ్రేషియా చెల్లించి కుటుంబాన్ని ఆదుకోవాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ్మ, జిల్లా ఉపాధ్యక్షులు జూకంటి పౌల్, జిల్లా కమిటీ సభ్యులు కటికల రామచంద్రం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకంలో పనిచేస్తున్న కూలీలకు రావలసిన పెండింగ్ వేతనాలను వెంటనే చెల్లించాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి మాటూరి బాలరాజు, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి సిర్పంగి స్వామి లు డిమాండ్ చేశారు. రెక్కాడితే డొక్కనిండని అనేకమంది నిరుపేదలు ఎండనక, వాననక ఉపాధి హామీ పథకంలో పనిచేస్తూ తమ కుటుంబాలను పోషించుకుంటున్నారని అన్నారు. కానీ పని ప్రదేశంలో కూలీలకు నిలువ నీడ లేక, సరైన మౌలిక వసతులు లేక అనేక ప్రమాదాల గురై ప్రాణాలు కోల్పోతున్నారని ఆవేదన వెలిబుచ్చా. ప్రభుత్వము రోజు కూలి 300 రూపాయలు నిర్ణయించినప్పటికీ కొలతల కారణంగా కూలీలు ప్రస్తుత ఎండాకాలంలో ఎంత పని చేసిన 150 రూపాయలు దాట్టడం లేదని అన్నారు. చేసిన పనికి వారం వారం డబ్బులు చెల్లింపులు చేయాల్సి ఉండగా నెలలు గడిచిన కూలీ డబ్బులు చెల్లించకపోవడంతో వారు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని వెంటనే పెండింగ్లో ఉన్న వేతనాలను చెల్లించాలని డిమాండ్ చేసినారు. ఇప్పటికైనా ప్రభుత్వము పని ప్రదేశంలో ప్రమాదాల గురై మరణిస్తే 5 లక్షల రూపాయల ఎక్స్గ్రేషియా చెల్లించే విధంగా ప్రమాద బీమా సౌకర్యం తీసుకురావాలని డిమాండ్ చేసినారు. ఎండలు తీవ్రంగా ఉన్నాయి కాబట్టి ఉదయం పూటనే పని పెట్టి, ప్రదేశంలో టెంట్లు వేసి, సరిపడ నీళ్లు తాగడానికి అందించి, కూలీలందరికీ ప్రతిరోజు ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేయాలని, రెండుసార్లు హాజరు తీసుకునే విధానాన్ని రద్దు చేయాలని వారు డిమాండ్ చేసినారు. ఈ కార్యక్రమంలో రామ చంద్రం, రాధమ్మ,వరలక్ష్మి, పోశెట్టి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేద్దాం

**ఉపాధ్యాయులు తల్లిదండ్రులు సహకరించాలి-ఎంఈఓ అమృతాదేవి పిలుపు**

**ఆడపిల్లలను సొంత కాళ్లపై నిలబడేలా చదివించాలి-చండూరు సిఐ ఆదిరెడ్డి పిలుపు**

**పాల్గొన్న పూర్వ విద్యార్థులు, విద్యార్థులు, ప్రజలు-**

**అంగరంగ వైభవంగా. గట్టుప్పల్ జెడ్పి ఉన్నత పాఠశాల వార్షికోత్సవం**






**సంస్థాన్ నారాయణపురం,మార్చి 14, (ప్రజాజ్యోతి) :** ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసుకొని గుర్తింపు తేవడానికి విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, ప్రజలు సహకరించాలని ఎంఈఓ జె అమృతా దేవి పిలుపునిచ్చారు. గట్టుప్పల్ మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వార్షికోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల పూర్వ విద్యార్థులు, గ్రామ ప్రజలు, విద్యార్థులు పాల్గొన్నారు. పాఠశాలలో చదువుకొని ఉన్నత స్థానంలో ఉద్యోగాలు చేస్తున్న పలువురిని ఎంఈఓ సన్మానించారు. ముఖ్య అతిథులుగా పాల్గొన్న చండూరు సిఐ ఆదిరెడ్డిని ఇతర అధికారులను సన్మానించారు. విద్యార్థులు ఆటపాటలతో స్టేజిపై ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంఈఓ అమృత దేవి మాట్లాడుతూ అనేకమంది ప్రస్తుతం ఉన్నత స్థానాల్లో ఉన్న ఉద్యోగులు రాజకీయ నాయకులు ప్రభుత్వ పాఠశాలల లోనే చదువుకున్నారని తెలిపారు. ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దడానికి గ్రామ ప్రజలు పూర్వ విద్యార్థులు సహకరించాలని కోరారు. చండూరు సిఐ ఆదిరెడ్డి మాట్లాడుతూ విద్యార్థినులను అవకాశం ఉన్నంత మేరకు చదివించి తమ సొంత కాళ్లపై జీవించే వరకు పెళ్లిలు చేయవద్దని సూచించారు. సమాజంలో ప్రత్యేక గుర్తింపు కోసం పనిచేయాలన్నారు. పాఠశాల పూర్వ విద్యార్థిని, గురుకుల పాఠశాల అధ్యాపకురాలు కొర్ర చందన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విద్యార్థులకు అండగా ఉంటామన్నారు. అనంతరం పాఠశాలలకు చెందిన విద్యార్థినులు పలువురు పాటలపై పలు రకాల నృత్యాలు చేశారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు విడం కైలాసం, బొడ్డు శ్రీనివాస్, దేందే బిక్షం , కొండే వెంకటేశం, అధ్యాపకులు విద్యార్థులు , వందలాది మంది ప్రజలు పాల్గొన్నారు.

# రాజపేటలో అంబరాన్నంటిన చిన్నారుల హోలీ సంబరాలు



రాజపేట మార్చి,14(ప్రజా జ్యోతి):మండల వ్యాప్తంగా శుక్రవారం హోలీ సంబరాలు అంబరాన్ని అంటుకున్నాయి. పట్టణ కేంద్రంలో ,వివిధ గ్రామాల్లో ఒకరికొకరు రంగులు చల్లుకుంటూ డిజె సప్పులతో, ఆటపాటలతో కేరింతల మధ్య డ్యాన్సులతో సందడి చేశారు. ప్రతి గల్లీలో చిన్న, పెద్ద, ఆడ ,మగ కులమత బేధాలు తేడా లేకుండా తమ జీవితాల్లో కొత్త వెలుగులు నింపాలని, కొత్తదనాన్ని ఆస్వాదిస్తూ, ప్రకృతిలోని అన్ని రంగులు ఆకర్షణీయంగా ఉంటాయని, అలాగే మీ జీవితం కూడా రంగుల మయం కావాలని కోరుకుంటూ ఎంతో ఉత్సాహంగా హోలీ పండుగ శుభాకాంక్షలు తెలుపుకుంటూ హోలీ సంబరాల్లో మునిగిపోయారు. ముఖ్యంగా హోలీ పండుగ అంటేనే చిన్నారులకు ఎనలేని సంతోషం... హోలీ అంటే కేవలం రంగుల పండుగ కాదు.. భారతీయ సంస్కృతిలో ఐక్యతనూ, ఆనందాన్ని పెంచుతుంది. మనదేశంలో హోలీ, సంక్రాంతి, వంటి పండుగలు అన్ని ప్రకృతిలో మనకున్న బంధాన్ని మనుషుల మధ్య ప్రేమానురాగాల ప్రాధాన్యతను తెలుపుతుంది. ఈ కార్యక్రమం సహజ సిద్ధమైన రంగులతో హోలీ వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల నాయకులు, అధికారులు యువకులు, మహిళలు, చిన్నారులు, తదితరులు పాల్గొన్నారు.

# జగదీశ్వర్ రెడ్డి సస్పెన్షన్ ప్రజాస్వామ్యానికి గొడ్డలిపెట్టు : సట్టు



**రాజపేట, మార్చి 14 (ప్రజా జ్యోతి)**
కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న తప్పులు, అమలు కానీ హామీలపై అసెంబ్లీ సాక్షిగా ప్రజలకు తెలియజేస్తున్న మాజీమంత్రి జగదీశ్వర్ రెడ్డి ని పథకం ప్రకారం సెషన్ మొత్తం సస్పెండ్ చేయడం ప్రజాస్వామ్యానికి గొడ్డలి పెట్టు అని టిఆర్ఎస్ రాజపేట మండల పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేశ అన్నారు. శుక్రవారం రాజపేటలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలు, ఆరు గ్యారెంటీలను అమలు చేయకుండానే అమలు చేసినట్లు గవర్నర్ ప్రసంగం ద్వారా ప్రభుత్వం తెలియజేయడం ప్రభుత్వ చేతగానితనాన్ని తెలియజేస్తుందని, ఆరు గారెంటీలను అమలుపరిచే దమ్ము, ధైర్యం లేక గవర్నర్ ప్రసంగం ద్వారా అమలు కానీ హామీలను అమలు పరిచామని అబద్దాలు చెప్పడం పేరు గొప్ప... ఊరు దిబ్బ అనే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరు ఉందని, ప్రజా సమస్యలపై తన గళాన్ని వినిపించిన మాజీ మంత్రి, ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి ని సభ నుండి సస్పెండ్ చేయడమంటే ప్రజా సమస్యలను వినే పరిస్థితిలో ప్రభుత్వం లేదనేది స్పష్టమవుతుందన్నారు. ప్రశ్నించే గొంతును సస్పెండ్ చేయడం సమంజసం కాదని తిరుమలేష్ అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మండల నాయకులు ప్రతినిధులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# నా సస్పెన్షన్ కి కారణం బహిరంగంగా చెప్పాలి.సంపత్



**నాగారం మార్చి 14 ప్రజా జ్యోతి.**కాంగ్రెస్ పార్టీ నుండి నా సస్పెన్షన్కు కారణం బహిరంగగానే చెప్పాలని కాంగ్రెస్ పార్టీ యూత్ సోషల్ మీడియా మండల కోఆర్డినేటర్ జెరిపోతుల సంపత్ కుమార్ డిమాండ్ చేశారు. శుక్రవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మండల పార్టీ అధ్యక్షుడు చేసే అవినీతిని ఎదిరించి మాట్లాడినందుకు పార్టీ నుండి సస్పెండ్ చేశామని ప్రకటించడం సిగ్గుచేటు అని అన్నారు. శాంతినగర్ లో ఐదు లక్షలతో మంజూరైన సిసి రోడ్లు తనకు తొత్తులుగా వ్యవహరించే వారి ఇండ్ల చుట్టూ వేస్తుండడం తో ఇట్టి విషయాన్ని ఎమ్మెల్యే ఆఫీస్ కి చెరవేశానని అన్నారు. ఇది మనసులో పెట్టుకుని వ్యక్తిగత దూషణకు దిగి,జిల్లా అధ్యక్షుడు కి నాపై లేనిపోని ఆరోపణలు చేప్పీ సస్పెండ్ చేస్తున్నట్టు ప్రకటించడం ఆయన వ్యక్తిత్వానికి నిదర్శనం అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ నుండి నన్ను సస్పెండ్ చేసే హక్కు ఆయనకు లేదని అన్నారు. నేను చేసిన పార్టీ వ్యతిరేక కార్యకలాపాలు ఏమిటో నిరూపిస్తే స్వచ్ఛందంగా కాంగ్రెస్పార్టీ నుండి తప్పుకుంటానని అన్నారు. ఆయన కాంగ్రెస్ పార్టీలోనే ఉంటూ బిఆర్ఎస్ నాయకుల దగ్గర డబ్బులు తీసుకొని పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడ్డాడని ఆరోపించారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు విచారణ చేసి ఆయనపై తగు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో పరశురాములు హుస్సేన్ సలీం జానీ అబ్బులు తదితరులు పాల్గొన్నారు.

# జాతరకు ముస్తాబైన పాలిమేర ముత్యాలమ్మ తల్లి దేవాలయం



**దామరచర్ల, మార్చి 14,( ప్రజాజ్యోతి ):**
ఈ నెల 16న జరిగే జాతర మహోత్సవానికి సర్వాంగ సుందరంగా ముస్తాబయ్యింది దామరచర్ల శివారులోని పొలిమేర ముత్యాలమ్మ తల్లి దేవాలయం. తాళ్ల వీరప్పగూడెం దామరచర్ల మధ్యలో పొలిమేలలో వెలిసి ఉన్న ముత్యాలమ్మ తల్లి కోరిన కోరికలు తీర్చే కల్పవల్లిగా విరాజిల్లుతుంది. దామరచర్ల,తాళ్ల వీరప్ప గూడెం, పీర్లపాలెం, ఇరికిగూడెం, నరసాపురం, తదితర గ్రామాలకు చెందిన ప్రజలు ఏ శుభకార్యం తలపెట్టిన ఆనవాయితీగా అమ్మవారికి మొక్కులి దుతారు. కోరిన కోరికలు నెరవేరిన తర్వాత అమ్మవారికి మొక్కులు చెల్లించి ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. ప్రతి ఏటా అమ్మవారి జాతరను అత్యంత వేడుకగా ఘనంగా నిర్వహిస్తారు. ఈ ఉత్సవాలకు పలు గ్రామాల ప్రజలు వేలాదిగా తరలివచ్చి మొక్కులు చెల్లించుకుంటారు. దేవాలయం వద్ద అన్ని సౌకర్యాలను ఆలయ కమిటీ ఏర్పాటు చేసింది. జాతర రోజు ఎడ్ల పందాలు కోలాట ప్రదర్శనలు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

# మండలంలో ఘనంగా హోలీ వేడుకలు

**హోలీ సంబరాల్లో మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ తిరుపతమ్మ సుధీర్**

**నడిగూడెం ,మార్చి 14 ,ప్రజా జ్యోతి:**హోలీ పండుగ సందర్భంగా మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలలో ప్రజలు హోలీ సంబరాలు శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. మండల కేంద్రంలో జరిగిన హోలీ వేడుకల్లో కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్పర్సన్ వేపూరి తిరుపతమ్మ సుధీర్ గ్రామస్తులతో కలిసి హోలీ ఆడారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రజలందరికీ హోలీ శుభాకాంక్షలు తెలుపుతూ అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని, ప్రజలందరికీ మంచి జరగాలని ఆకాంక్షించారు. హోలీ వేడుకల్లో యువతీ యువకులు, చిన్నారులు, పెద్దలు సాంప్రదాయ బద్ధంగా రంగులు చల్లుకొని, ఒకరికొకరు హోలీ శుభాకాంక్షలు చెప్పుకున్నారు.



# ఘనంగా హోలీ సంబరాలు



**హాలియా,మార్చి14(ప్రజా జ్యోతి).** నల్గొండ జిల్లా హాలియా మున్సిపాలిటీలో శుక్రవారం హోలీ సంబరాలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా చిన్న,పెద్ద అనే తేడా లేకుండా రంగులను జల్లుకొని డాన్సులు ఆనందోత్సవాల నడుమ సంబరాలు పెద్ద ఎత్తున జరుపుకున్నారు. కార్యక్రమంలో చెన్ను రాజేశ్వరి, ఆదిముల్ల జ్యోతి,స్వాతి,కత్తి కల్పన,రిక్కల వసంత,వద్దిరెడ్డి, నాగవేణి,పెనుగొండ అరుణ, రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# అంబరాన్నంటిన హోలీ సంబరాలు

**- రంగులు చల్లుకుంటుచిన్నారులతో హోలీ ఆడిన - మాజీ కౌన్సిలర్ నర్సింహ చారి**

**భువనగిరి, మార్చ్ 14(ప్రజాజ్యోతి):**కామదహనం అనంతరం జరుపుకునే,హోలీ సంబరాలు స్థానిక ఆర్ బి నగర్ లో చిన్న పిల్లల కేరింతలు యువకుల సందడి,ఆటపాటలతో పెద్దల నవ్వుల మద్యన అత్యంత ఘనంగా జరుపుకున్నారు. ఇట్టి కార్యక్రమం లో మాజీ కౌన్సిలర్ దేవరకొండ నర్సింహ చారి పాల్గొని రంగులు చల్లుతు,ఆధ్యాత్మిక పరంగా నిర్వహించుకునే పండుగ లలో భాగంగా, కామ దహనం హోలీ పండుగ కూడా ఒక భాగమని ఈ పండుగ జరుపుకోవడం వల్ల శత్రువులు కూడా మిత్రులు అవుతారని అన్నారు. మనస్పర్ధలు ఉన్న వారు కూడా మరిచిపోయి ఏకమయ్యే,పండుగ హోలీ పండుగ అని అన్నారు అదే విధంగా భువనగిరి పట్టణం మరియు పరిసర ప్రాంత ప్రజలకు ప్రజా ప్రతినిధులకు,, అధికారులకు పత్రిక పాత్రికేయ మిత్రులకు అన్ని వర్గాల వారికి హోలీ శుభాకాంక్షలు తెలియజేశారు.



# హోలీ సంబరాల్లో ఉపాధి కూలీలు

**నడిగూడెం ,మార్చి 14, ప్రజా జ్యోతి:**నడిగూడెం మండల కేంద్రంలో ఉపాధి కూలీలు పని చేస్తున్న వర్క్ సైట్ వద్ద హోలీ పండుగను పురస్కరించుకొని ఉపాధి కూలీలు సాంప్రదాయ రంగులను చల్లుకొని శుక్రవారం హోలీ సంబరాలు జరుపుకున్నారు. సాంప్రదాయబద్ధమైన రంగులు చల్లుకుంటూ ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకుంటూ.. సుఖ సంతోషాలతో జీవించాలని, ప్రజలందరికి మంచి జరగాలని ఈ సందర్భంగా కోరుకున్నారు. సంబరాల్లో ఫీల్డ్ అసిస్టెంట్ పద్మ, ఉపాధి కూలీలు లింగయ్య, లక్ష్మి, కళ్యాణి, గంగరాజు, గురవయ్య, పుష్ప, రమణ పాల్గొన్నారు.



# మతసామరస్యానికి ప్రతీకగా ఇఫ్తార్ విందు

**జానీ మియా జ్ఞాపకార్థం ఇఫ్తార్ విందు**



**కోడ టౌన్, మార్చి 14 ( ప్రజా జ్యోతి):** హిూ ముస్లింల ఐకమత్యానికి సోర భావానికి రంజాన్ మాస ఇఫ్తార్ విందులు ప్రతికలని మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బషీర్, బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు షేక్ నయీమ్ లు అన్నారు. శుక్రవారం కోదాడ పట్టణంలో జానీ మియా జ్ఞాపకార్థం వారి కుమారులు రెహమత్ అలీ, అజ్మత్ అలీ లు ఉపవాస దీక్షలో ఉన్న ముస్లిం సోదరులకు ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందును ప్రారంభించి మాట్లాడారు. ఇఫ్తార్ విందులు మతసామరసాన్ని పెంచుతాయని దాన ధర్మాలకు కొలువైన రంజాన్ మాసంలో ఆర్థికంగా ఉన్న ముస్లిం సోదరులు పేదలకు చేయూతని అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రమణారెడ్డి, రెహమత్ అలీ, అజ్మత్ అలీ, షేక్ అబ్బు బాజాన్ అలీమ్ రఫీ ఆరిఫ్ కలీం ఖాదర్ బషీర్ నిస్సార్ బడే మియా షాకీర్ తదితర ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

# చెడుపై మంచి సాధించిన విజయానికి చిహ్నమే హోళీ

**డాక్టర్ సుధీర్ కుమార్**



**సూర్యాపేట టౌన్,మార్చి 14(ప్రజాజ్యోతి):**చెడుపై మంచి సాధించిన విజయానికి చిహ్నమే హోలీ పండుగ అని ప్రముఖ వైద్యులు డాక్టర్ దాచేపల్లి సుధీర్ కుమార్ అన్నారు. శుక్రవారం హోలీ పండుగ సందర్భంగా జిల్లా కేంద్రంలోని విద్యానగర్ లో గల మన అమ్మ హాస్పటల్ వద్ద ఆ హాస్పటల్ సిబ్బందితో కలిసి హోలీ వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మానవత విలువలను కాపాడుకుంటూ ఒకరినొకరు గౌరవించుకునే విధంగా స్నేహపూర్వక వాతావరణంలో హోలీ పండుగ జరుపుకోవాలని సూచించారు. రంగుల పండుగ హోలీ అందరి జీవితాల్లో వెలుగులు నింపాలని ఆకాంక్షించారు. సహజ,ఆర్గానిక్ రంగులతోనే వేడుకలను జరుపుకొని పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ మేనేజ్మెంట్ దాచేపల్లి అంజయ్య,ఫార్మసిస్ట్ రామసాని రమేష్,సిబ్బంది నాగు,లింగస్వామి,జలంధర్,మహినో,మహి,నాగమణి,సంధ్య,భాగ్యశ్రీ తదితరులు పాల్గొన్నారు.

# పోచంపల్లిలో ఉత్సహంగా సంబరాల "హోలీ"



**భూదాన్ పోచంపల్లి, మార్చి14(ప్రజా జ్యోతి)**మండల పట్టణ కేంద్రంలో శుక్రవారం రోజున హోలీ సంబరాల్లో పెద్దలు చిన్నారులు యువతి యువకులు మహిళలు ఉత్సాహంగా ఒకరిని ఒకరు రంగులు పూసుకుని హోలీ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా చిన్నారులు ఉత్సాహంగా ఉల్లాసంగా డాన్సులు ఆడి పాడుతూ నృత్యం చేస్తూ హోలీ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అలాగే మిత్రులను కలిసి సంబరాలు చేసుకున్నారు.

# భవాని నగర్ లో ఘనంగా హోలీ సంబరాలు



**కోదాడ టౌన్, మార్చి 14 ( ప్రజా జ్యోతి):** కోదాడ పట్టణంలోని భవాని నగర్ లో ఘనంగా హోలీ సంబరాలు జరిగాయి. కులమతాలకు అతీతంగా మహిళలంతా ఆనంద ఉత్సాహాలతో రంగులతో హోలీ పండగ జరుపుకున్నారు ఈ కార్యక్రమంలో కోటమ్మ, సునీత, రేణుక ,లక్ష్మీ, కవిత, బుజ్జమ్మ ,కవిత ,లక్ష్మి, పద్మ, విజయ లక్ష్మి, రజిని, రజిత రాజ్యలక్ష్మి, వేదశ్రీ, డాక్షాయిని, మరియమ్మ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# మాజీ మంత్రి జగదీశ్ రెడ్డిపై వేటు హేయమైన చర్య

-జగదీష్ రెడ్డి సస్పెన్షన్ ను ఎత్తివేయాలని డిమాండ్...

-కాంగ్రెస్ పార్టీ పట్టపగలు ప్రజాస్వామ్యం యొక్క గొంతు కోసింది

-దేవరకొండలో సీఎం రేవంత్ దిష్టి బొమ్మ దగ్ధం...

బిఆర్ఎస్వీ దేవరకొండ నియోజకవర్గ అధ్యక్షులు బొడ్డుపల్లి కృష్ణ..



దేవరకొండ మార్చి 14 (ప్రజా జ్యోతి ):మాజీ మంత్రి జగదీశ్ రెడ్డిపై సస్పెన్షన్ వేటు అప్రజాస్వామికం అని బిఆర్ఎస్వీ దేవరకొండ నియోజకవర్గ అధ్యక్షులు బొడ్డుపల్లి కృష్ణ అన్నారు. శుక్రవారం బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు ఆదేశాల మేరకు బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ పిలుపు మేరకు నిన్న జరిగిన అసెంబ్లీలో మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి సస్పెండ్ జారీ చేసిన తప్పును తీవ్రంగా ఖండిస్తూ దేవరకొండ పట్టణంలో ధర్నా నిర్వహించి, అనంతరం సిఎం రేవంత్ దిష్టి బొమ్మ దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.....స్పష్టమైన కారణం లేకుండా జగదీశ్ రెడ్డిపై వేటు హేయమైన చర్య అని అన్నారు.ప్రజా పాలన పేరుతో... చేస్తున్న అప్రజాస్వామిక పనులను ఖండించాలని అన్నారు.రైతుల, మహిళల, వృద్ధుల పక్షాన నిలదీసిన నేతపై సర్కార్ కుతంత్రపు చర్యలపై ఆగ్రహం.జగదీశ్ రెడ్డి గొంతు నొక్కి ఏదో సాధిస్తామంటే అది సర్కార్ పిచ్చి ఆలోచన మాత్రమే అని అన్నారు.తెలంగాణ సమాజం అంతా చూస్తోంది ప్రజాక్షేత్రంలో ప్రతిదానికీ ప్రభుత్వం సమాధానం చెప్పాల్సిందే అని అన్నారు.జగదీష్ రెడ్డి సస్పెన్షన్ ను ఎత్తివేయాలని ఆయన డిమాండ్ చేశారు.కాంగ్రెస్ పార్టీ పట్టపగలు ప్రజాస్వామ్యం యొక్క గొంతు కోసింది. అసెంబ్లీ బయట ప్రశ్నిస్తే కేసులు , అక్రమ అరెస్టులు. అసెంబ్లీలో ప్రశ్నిస్తే సస్పెన్షన్ గొంతు నొక్కడం.జగదీశ్ రెడ్డి ఈ ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తి చూపినందుకు సస్పెండ్ చేస్తారా అని అన్నారు.జగదీష్ రెడ్డి ఎలాంటి తప్పుడు వ్యాఖ్యలు చేయలేదు అలా మీరు భావిస్తే రికార్డులను చూపించాలని,సస్పెండ్ చేసిన సభ్యుని వివరణ కూడా అడగకుండా సస్పెండ్ చేయడం దుర్మార్గం అని అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం తప్పు చేయకపోయినా సభలో క్షమాపణ చెప్తామని కూడా చెప్పాము. పథకం ప్రకారం ముందే అనుకొని బీఆర్ఎస్ సభ్యుని సస్పెండ్ చేశారు. ప్రశ్నించే ప్రతిపక్షమైన బీఆర్ఎస్ ను కుట్రపూరితంగా గొంతు నొక్కే ప్రయత్నం చేస్తున్నారు.స్పీకర్ పై జగదీశ్ రెడ్డి ఏక వచనం వాడకపోయినా ఏక వచనం వాడారని సస్పెండ్ చేయడం దుర్మార్గం. రాహుల్ గాంధీ మీరు చెప్పే ప్రజాస్వామ్య పరిరక్షణ ఇదేనా.,ఇదేనా ప్రజా పాలన ఇందిరమ్మ రాజ్యం అంటే.,ప్రశ్నించే వారిని పగబట్టే విధంగా కాంగ్రెస్ పార్టీ వ్యవహరిస్తున్నది ఎమర్జెన్సీ రోజులను గుర్తు చేస్తున్నది. ప్రతిపక్షాల గొంతు నొక్కే ప్రయత్నం చేస్తుంది కాంగ్రెస్ పార్టీ.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డైరెక్షన్లో మంత్రి శ్రీధర్ బాబు యాక్షన్ నడుస్తుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు రమావత్ రమేష్ నాయక్, కేతావత్ రవీందర్,యువజన విభాగం పట్టణ అధ్యక్షుడు పొట్ట మధు,మకాం చంద్రమౌళి, హరితసేన దేవరకొండ మండల,పట్టణ అధ్యక్షులు మైనంపల్లి ప్రవీణ్, .జామీర్ బాబా,బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఖాదర్ బాబా,గండురి లక్ష్మణ్,బాబా,పుపరమేష్,పందిహరికృష్ణ,గుండాలవెంకట్,వాడిత్య జేష్,రమావత్ గోపి,శ్రీను,జాఫర్,శోభన్,వెంకటయ్య,తదితరులు పాల్గొన్నారు.

# గుర్తుతెలియని వ్యక్తి మృతి..

మృతదేహాన్ని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించిన పోలీసులు..



దేవరకొండ మార్చి 14 (ప్రజా జ్యోతి ):దేవరకొండ పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ లో గురువారం అర్ధరాత్రి సమయంలో గుర్తు తెలియని వ్యక్తిని పోలీసులు చనిపోయినట్లుగా గుర్తించారు అతని వయసు సుమారుగా 45 సంవత్సరాలు గా మరియు చామన ఛాయ రంగు , 5.7 ఫీట్స్ పొడవు ,బ్లాక్ అండ్ వైట్ గడ్డం తో ఉన్నట్లుగా పోలీసులు తెలిపారు. వెంటనే అతన్ని దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడం జరిగిందని దేవరకొండ సి ఐ నరసింహులు తెలిపారు.అతని దగ్గర ఉన్న ఓటర్ కార్డు మీద పేరు అమిత్ పహాన్ వయస్సు 27 సంవత్సరాలు వెస్ట్ బెంగాల్ అని ఉందని తెలిపారు..ఆచూకీ తెలిసిన వారు 8712670154, 8712594598 నంబర్స్ కు ఫోన్ చేసి తెలుపగలరని దేవరకొండ సీఐ అన్నారు.

# హోలీ రోజున అన్నదానం



నార్కట్ పల్లి, మార్చి 14 ( ప్రజా జ్యోతి): దాన బాటలో.. దైద నాగరాజు నిరుద్యోగులకు అన్నదాన కార్యక్రమం చేస్తున్న మనం స్వచ్ఛంద సేవ సంస్థ వ్యవస్థాపకులు దానంలో దాన కర్ణుడు.. మనం స్వచ్ఛంద సేవ సంస్థ ఆధ్వర్యంలో 197వ రోజు ఎల్లారెడ్డిగూడెం గ్రామానికి చెందిన వద్దేపల్లి ఎల్లేష్ దివ్య భారతి కుమారుడు, వద్దేపల్లి హేమంత్ జన్మదిన సందర్భంగా శుక్రవారం 100 మంది నిరుద్యోగులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పోలే రాజు, గుంటూరు ఈశ్వర్ రావు, నరసింహ పాల్గొన్నారు.

# మానాయికుంట ఎక్స్ రోడ్డు నుండి వలిగొండ (ఎన్ హెచ్)కోటమర్తి స్టేజి వరకు బిటి రోడ్డు శంకుస్థాపన



అడ్డగూడూర్మార్చి14(ప్రజాజ్యోతి): అడ్డగూడూరు మండలం మానాయికుంట ఎక్స్ రోడ్ నుండి వయ గట్టుసింగారం ధర్మారం కోటమర్తి స్టేజి వలిగొండ ఎన్ హెచ్ సి ఆర్ ఆర్ నిధులు 9 కోట్లతో మంజూరైన బీటీ రోడ్డుకు సంబంధించిన శంకుస్థాపన కార్యక్రమాని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు ప్రారంభించారు, , ఈ రోడ్డు వలన గట్టుసింగారం ధర్మారం కోటమర్తి ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని ఈ రోడ్డు శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్నందుకు అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. కొన్ని సంవత్సరాల కలను సహకారం చేసినటువంటి కాంగ్రెస్ ప్రభుత్వానికి ఈ మూడు గ్రామాల ప్రజలు ఎప్పటికి రుణపడి ఉంటారని అన్నారు ఎన్నో ఏళ్ల కల సహకారం అయిందని మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ఉత్తంకుమార్ రెడ్డి, సహాయ సహకారాలతో అడ్డగూడూరు మండల లోని అనేక గ్రామాలకు రోడ్లను సాంక్షన్ చేసుకున్నట్లుగా తెలిపారు అదే విధంగా మా నాయకుడు నుంచి జానకిపురం గ్రామం వరకు రోడ్డు పనులు చురుగ్గా సాగుతున్నాయని అది కూడా త్వరలోనే పూర్తవుతుందని అన్నారు. ఈ ప్రాంత బిడ్డగా అత్యధిక మెజార్టీతో గెలిపించిన ప్రజలందరికీ రుణపడినని ఆయన తెలిపారు. గత పాలకులు కమిషన్ల కోసమే పనిచేశారు కానీ ఈ ప్రాంత పుట్టిన వాడిని కాబట్టి ప్రభుత్వంతో కొట్లాడి అనేక సంక్షేమ కార్యక్రమాలనుచేపట్టడంజరిగిందని అదేవిధంగా మా నాయకుంట వాగులో చెక్ డ్యామ్ త్వరలో కట్టించి తీరుతామని బిక్కేరు వాగులో చెక్ డ్యామ్ లో నిర్మాణంతో పాటుగా ఉత్తంకుమార్ రెడ్డి సహాయక సహకారాలతో నీటిని వదిలినట్లుగా ఆయన తెలిపారు. గత పాలకుల కాలంలో బిక్కేరు వెంబడి ఉన్న గ్రామాలు కరువును చూశాయని అలాంటి సందర్భాలు ఇప్పుడు చాలా తక్కువగా ఉన్నాయని ఆయన అన్నారు. కొంతమంది అవగాహన లేకుండా తప్పుడు ప్రచారం చేస్తున్నారని వారికి మాటలను ప్రజలు నమ్మి మోసపోవద్దని ఈ సందర్భంగా తెలియజేశారు. పార్టీలో కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు భవిష్యత్తు ఉంటుందని అన్నారు. ఇట్టి కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి ఈ నరసింహులు మరియు ఏఈ, డి ఈ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నిమ్మన గోటి జ్యోతి, టిపిసిసి రాష్ట్ర నాయకులు ఇటుకల చిరంజీవి, బాలెంల సైదులు, మోత్కూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నర్సిరెడ్డి డైరెక్టర్లు బాలె%శీ%ల విద్యాసాగర్, చిత్తలూరి సోమయ్య, గ్రామ శాఖ అధ్యక్షుడు దేశబోయిన వీరయ్య, కడారి శ్రీశైలం, తారల శ్రీశైలం, కడారి శ్రీను, కడారి నాగరాజు, పార్టీ మహిళా నాయకురాలు దాసరి వీరలక్ష్మి, వినోద,బొమ్మగాని అంజమ్మ వివిధ గ్రామాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా హోలీ సంబరాలు





రామన్నపేట మార్చి14(ప్రజా జ్యోతి .రామన్నపేట పట్టణ కేంద్రంలో హోలీ సంబరాల్లో పెద్దలు చిన్నారులు యువతి యువకులు మహిళలు ఘనంగా హోలీ సంబరాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో నకిరెకంటి మొగులయ్య, గోదాస్ పృథ్వీరాజ్, జిల్లా వెంకటేష్,లవణం ఉపేంద్ర, కోట సుధాకర్, బొడ్డు సురేందర్, ఆముద లక్ష్మణ్, రాఘవుల అనంత కుమార్ (కన్నయ్య),కుమ్ము శేఖర్, కోట నరేందర్,కేశవ్దాసు ఉదయ్ , లవణం నరేంద్ర, మినుముల సందీప్, రవి, గోదాసు ప్రవీణ్, కోట రవి, విజయ్,లవణం సాయి, గంగాపురం శంకర్, లవణం విశ్వ సాయి, ఉమేష్, ప్రతీక్ పండు , హర్షిని, మోక్షజ్ఞ, మహేష్, అవినాష్, సిద్దు, గ్రామస్తులు చిన్నారులు సంబరాలు నిర్వహించుకున్నారు..

# కులమతాలకు,మతసామరస్యానికి ప్రతీక హోలీ

## -మేకల వెంకటరావు



**కోదాడ టౌన్, మార్చి 14 ( ప్రజా జ్యోతి):**కోదాడహోలీ అంటే అగ్ని లేదా అగ్నితో పునీతమైనది అని అర్థం కుల,మతాలకు అతీతంగా చిన్నా, పెద్ద,ఆడ,మగ తేడా లేకుండా ప్రతి ఒక్కరూ జరుపుకునే పండుగ హోలీ పండుగ అని అడ్వకేట్ మేకల వెంకటరావు అన్నారు.శుక్రవారం అడ్వకేట్స్ ఆధ్వర్యంలో ఘనంగా హోలీ సంబరాలు నిర్వహించారు.ఈ సందర్భంగా పలువురు అడ్వకేట్స్ మాట్లాడుతూ దీపావళి తర్వాత దేశంలో అత్యంత వేడుకగా జరుపుకునే పండుగల్లో ఇదీ ఒకటి హోలీ పండుగని చిన్న పెద్ద అనే తేడా లేకుండా ప్రతి ఒక్కరూ ఒకరిని ఒకరు ఆప్యాయంగా పలకరించుకుంటూ రంగులు చల్లుకుంటారని అన్నారు.హోలీ పండుగ ప్రతి ఒక్కరి జీవితంలో సుఖ సంతోషాలతో పాటు ఆనందాలు వెల్లివిరియాలని కోరారు.ఈ పండుగను ప్రజలు పువ్వులతో తయారు చేసిన రంగులతో ఈ ఉత్సవాన్ని జరుపుకుంటారు.ఇలా పూల రంగులు చల్లుకోవడం ద్వారా ప్రేమ,సౌభాగ్యాలు వెల్లివిరి స్తాయని నమ్ముతారని అన్నారు.హోలీ పండుగ సహజమైన రంగులతో జరుపుకోవాలని అన్నారు.హోలీ అనంతరం స్నానాలకు బావుల వద్దకు వెళ్లకుండా తగు జాగ్రత్తలు తీసుకొని సురక్షితమైన ప్రాంతాలలోని స్నానాలు ఆచరించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో అడ్వకేట్స్ ఎడ్లపల్లి వెంకటేశ్వర్లు,కామిశెట్టి వెంకటేశ్వర్లు,వెంకటాచలం,కోడూరి వెంకన్న,తాటి మురళి,హనుమంతరావు,సామా నవీన్,శివ కృష్ణ,ఆవుల మల్లికార్జున్,మంద వెంకటేశ్వర్లు,షేక్ పాషా,హనుమతరాజు,సీతారామరాజు,కే మురళి పాల్గొన్నారు.

# చెడుపై మంచి సాధించిన విజయమే హోలీ

**జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్ గౌడ్**

**సహజరంగులను వాడి ప్రకృతిని కాపాడాలి**

**రియల్ ఎస్టేట్ వ్యాపార అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు పంతంగి వీర స్వామి గౌడ్**



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి మార్చి 14(ప్రజాజ్యోతి):**చెడుపై మంచి సాధించిన విజయమే హోలీ పండగగా జరుపుకోవడం దేశంలో ఆనవాయితీగా వస్తుందని జిల్లా గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మన్,జిల్లా రియల్ ఎస్టేట్ వ్యాపార అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు నిమ్మల శ్రీనివాస్ గౌడ్ అన్నారు.శుక్రవారం జిల్లా కేంద్రంలోని రియల్ ఎస్టేట్ వ్యాపార అసోసియేషన్ కార్యాలయం వద్ద జిల్లా అధ్యక్షులు పంతంగి వీరస్వామి గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన హోలీ వేడుకలకు హాజరై రంగులు చల్లుకున్నా అనంతరం శుభాకాంక్షలు తెలిపి మాట్లాడారు.కులమతాలకు అతీతంగా దేశంలో శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా ప్రజలు ప్రశాంత వాతావరణంలో హోలీ పండుగ జరుపుకోవడం సంతోషకరమన్నారు.మానవతా విలువలను కాపాడుకునే విధంగా ఒకరినొకరు గౌరవించుకునే విధంగా స్నేహపూర్వక వాతావరణంలో హోలీ పండుగ జరుపుకోవాలని సూచించారు.జిల్లా రియల్ ఎస్టేట్ వ్యాపార అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు పంతంగి వీరస్వామి గౌడ్ మాట్లాడుతూ ప్రకృతిని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని గుర్తు చేశారు. హోలీ వేడుకల్లో తాము ప్రకృతి కలుషితం కాకుండా ఉండేలా రసాయనాలు కాకుండా సహజసిద్ధమైన రంగులను చల్లుకొని పండగ వేడుకలను నిర్వహించుకున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా ఒకరిపై ఒకరు రంగులు చల్లుకొని హోలీ శుభాకాంక్షలు చెప్పుకున్నారు.ఈ హోలీ వేడుకల్లో ఆత్మకూరు టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు తూడి నరసింహారావు,నెమ్మికల్ దండు మైసమ్మ గుడి మాజీ చైర్మన్ బెల్లంకొండ యాదగిరి,టిఆర్ఎస్ జిల్లా నాయకులు బొమ్మగాని శ్రీనివాస్ గౌడ్,చౌగోని సంతోష్ గౌడ్,కొల్లూరు బాలకృష్ణ,హరీష్,అమరవాది శ్రావణ్,సాయి తదితరులు పాల్గొన్నారు.

# మీలా వంశీ స్వాతి ఆధ్వర్యంలో ఘనంగా హోలీ వేడుకలు

## -ప్రతి ఒక్కరి జీవితం రంగులమయం కావాలి



సూర్యాపేట జిల్లా ప్రతినిధి మార్చి 14(ప్రజాజ్యోతి): ప్రతి ఒక్కరి జీవితం రంగులమయం కావాలని 33వ వార్డు యువ నాయకులు మీలా వంశీ అన్నారు.శుక్రవారం జిల్లా కేంద్రంలోని 33వ వార్డులో గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో యువనాయకులు మీలా వంశీ స్వాతి సౌజన్యంతో హోళీ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా ఈ హోళీ పండుగను జరుపుకుంటామని అన్నారు.సప్తవర్ణ శోభితమైన ఈ పండుగ అందరి జీవితాల్లో వెలుగులు నింపాలని ఆకాంక్షించారు.వార్డు ప్రజలందరికీ హోళీ శుభాకాంక్షలు తెలిపారు.ఈ వేడుకలలో భాగంగా ఆ వార్డు చిన్నారులు,యవతీయువకులు, పెద్దలు రంగుల్లో మునిగి తేలారు.చిన్నాపెద్దా కలిసి ఆడిపాడుతూ రంగులు పూసుకుంటూ సందడి చేశారు.ఈ కార్యక్రమంలో రవిచంద్ర,చవి,చల్లా భారతి,బిందు,తేజస్వి,విక్రమ్,కవిత,శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు..

## వాడవాడనా ఘనంగా

# హోలీ సంబురాలు

**వసంతోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే బిఎల్ఆర్, ఎమ్మెల్సీ శంకర్ నాయక్, సబ్ కలెక్టర్ అమిత్ నారాయణ్**



**మిర్యాలగూడ,మార్చి 14, ( ప్రజాజ్యోతి) :**




మిర్యాలగూడ నియోజకవర్గం లోని వాడవాడన శుక్రవారం హోలీ వేడుకలు ఘనంగా నిర్వహించారు. చిన్న పెద్ద కుల మతాలకతీతంగా ఒకరిపై ఒకరు రంగులు చల్లుకొని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. వసంతోత్సవాన్ని మిర్యాలగూడ క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే వేడుకగా నిర్వహించారు. పలు సంఘాల నాయకులు,నియోజకవర్గ ప్రజలు పెద్ద ఎత్తున హోలీ వేడుకల్లో పాల్గొని ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలిపారు. హోలీ రంగులు పూసుకొని గిరిజనులతో కలిసి సంప్రదాయ నృత్యం చేస్తూ ఎమ్మెల్యే బిఎల్ఆర్ సంబురాలలో ఉత్సాహం నింపారు. మరోవైపు ఎమ్మెల్సీ కేతవత్ శంకర్ నాయక్ ఇంటి వద్ద హోలీ సంబరాలు వేడుకగా నిర్వహించారు. పెద్ద ఎత్తున సంఘాలు ప్రజలు చేరుకొని హోలీ, ఎమ్మెల్సీగా ఎన్నికైనందుకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మిర్యాలగూడ సబ్ కలెక్టర్ ఎం. నారాయణ్ అమిత్ ను కలిసి హోళి సంబరాలు నిర్వహించారు. సబ్ కలెక్టర్ గిరిజనులతో కలిసి ఆడిపాడారు. గిరిజన సంఘాలతో పాటు, ఉపాధ్యాయసంఘాలు, యోగా క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.ఈకార్యక్రమంలో బంజారా సంఘం నాయకులు స్కైలాబ్ నాయక్, ఉద్యోగ సంఘం కన్వీనర్ మాలోత్ దశరథ్ నాయక్,రవినాయక్, రవితేజ నాయక్, నాగునాయక్, బాలాజీ, లక్ష్మణ్, కృష్ణకాంత్, మక్లా, సైదులు, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డి, గాయం ఉపేందర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.



# రైస్ మిల్లర్స్ చేయూతతో రంజాన్ కిట్ల పంపిణి



**మిర్యాలగూడ, మార్చి 14,( ప్రజాజ్యోతి ):** సామాజిక సేవలో మిర్యాలగూడ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ఔదార్యం ప్రశంసనీయమన్నారు సోషల్ సర్వీస్ ఆర్గనైజర్, హ్యూమన్ రైట్స్ డిఫెండర్ హమీద్ షేక్ . రంజాన్ పండుగ సందర్భంగా పలు ముస్లిం కుటుంబాలకు హమీద్ షేక్ చేతుల మీదుగా రైస్ మిల్లర్ల చేయూతతో రంజాన్ కిట్లు పంపిణీ చేశారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో శనివారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ మిర్యాలగూడ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ వాళ్ళు సర్వమత సమానత్వాన్నీ, సౌభ్రాతృత్వాన్ని ప్రదర్శిస్తూ ప్రతి ఏడాది పవిత్ర రంజాన్ మాసంలో ముస్లిం కుటుంబాలకు తమ వంతుగా సాయమందిస్తున్నారని అన్నారు. కరోనా లాంటి విపత్కర పరిస్థితుల్లో పలు కుటుంబాలకు బియ్యం, నిత్యావసర సరుకులను పంపిణీ చేసి ఆదుకు న్నార ని అన్నారు. కరోనా లాంటి విపత్కర పరిస్థితుల్లో కూడా అండగా నిలచారన్నారు. భక్తి శ్రద్ధలతో ప్రతి ఒక్కరు రంజాన్ ఉపవాస దీక్షలను చేపట్టాలని, ప్రపంచ శాంతి కోసం అల్లాను ప్రార్థించాల ని కోరారు. పవిత్ర రంజాన్ మాసంలో ముస్లింలకు శక్తివంచన లేకుండా సాయం అందించేందుకు దాతలు, స్వచ్ఛంద సంస్థలు, ఎన్నారైలు ముందుకు రావాలని కోరారు. యువత సమాజ సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలన్నారు. అనంతరం రాష్ట్ర రైస్ మిల్లర్స్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ కర్నాటి రమేష్, మిర్యాలగూడ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ జి. శ్రీనివాస్, వైస్ ప్రెసిడెంట్ సంతోష్ రెడ్డి, సెక్రటరీ బాబీ, రంగా లింగయ్య, కోశాధికారి చిల్లంచర్ల శ్రీనివాస్ లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జానీ పాషా, షబ్బీర్, సాజిద్, ఫిరోజ్, జున్ను, తదితరు లు పాల్గొన్నారు.

# గ్రీన్ క్లబ్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఘనంగా హెూలీ వేడుకలు



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి మార్చి 14(ప్రజాజ్యోతి):** హెూలీ పండుగ సందర్భంగా శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఎంజీ రోడ్డులోని మహాత్మా గాంధీ విగ్రహం వద్ద సహజ రంగులతో గ్రీన్ క్లబ్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గ్రీన్ హెూలీ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు గ్రీన్ క్లబ్ సభ్యులు మాట్లాడుతూ సహజ,ఆర్గానిక్ రంగులతో హెూలీ వేడుకలు జరుపుకోవడం మన ఆరోగ్యానికి,పర్యావరణానికి కూడా మంచిదని అన్నారు. చర్మానికి హానికరమైనటువంటి రంగులతో హెూలీ జరుపుకోవడం వల్ల దీర్ఘకాలంలో ఆరోగ్య సమస్యలతో పాటు నీరు కలుషితమై పర్యావరణానికి ముప్పు వాటిల్లుతుందని తెలిపారు. గత కొన్ని సంవత్సరాలుగా గ్రీన్ క్లబ్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సహజరంగులతో హెూలీ వేడుకలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సహజ రంగుల యొక్క ప్రాముఖ్యతను వివరిస్తూ ట్రస్ట్ సభ్యులు హెూలీ వేడుకలను ఘనంగా జరిపారు. ఈ కార్యక్రమంలో సుధాకర్ పివిసి మేనేజింగ్ డైరెక్టర్ మీలా మహదేవ్ తో పాటు గ్రీన్ ట్రస్ట్ సభ్యులు,పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

# వైభవంగా ముప్పారం శ్రీ వెంకటేశ్వర స్వామికళ్యాణం

**- పెద్ద ఎత్తున్న పాల్గొన్న చుట్టు పక్కల గ్రామాల ప్రజలు**





**నిడమనూరు,మార్చి 14(ప్రజాజ్యోతి)** నిడమనూరు మండలంలోని ముప్పారం గ్రామంలో శాలివాహన కాలంనాటి పురాతన దేవాలయంలో కొలువై ఉన్న శ్రీ పద్మావతి, అలివేలు మంగ సమేత శ్రీశ్రీశ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయ వార్షిక బ్రహ్మెూత్సవాల్లో భాగంగా శుక్రవారం తెల్లవారు జామున స్వామి వారి అమ్మవార్ల కళ్యాణం గ్రామస్తులు వైభవంగా నిర్వహించారు. ఈ కళ్యాణ కార్యక్రమాన్ని అర్చకులు ప్రతాపపురం వెంకటాచార్యులు, ప్రతాపపురం రామచార్యుల సమక్ష్యంలో యజ్ఞాచార్యులు ప్రతాపపురం మత్స్యగిరి స్వామి వారు వేద మంత్రోచ్చరణల పడుమ స్వామి వారు అమ్మవార్లకు ఎదుర్కోలు కార్యక్రమం నిర్వహించి తిరుకళ్యాణం జరిపించారు. ఆలయంలో ముందుగా పెద్ద కోవెలకు వేంచేయుట తోళక్కం, ద్రావిడ ప్రబంధ పారాయణం, ప్రాభోదిక, ప్రబంద సేవాకలం,గరుడసే పరమపద ఉత్సవం, చాత్మర,అంకురార్పణ,గరుడముద్ద(ద్వ. ఆరోహణ) నిర్వహించారు. ఈ కళ్యాణానికి ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ మంకెన చిన్న కొటిరెడ్డి, నిడమనూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అంకతి సత్యం, వివిధ ప్రాంతాలతో పాటు చుట్టపక్కల గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున్న తరలివచ్చి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. సుమారు 5000 మంది భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం స్వామి వారి అమ్మవార్లను సంస్కృతిక కార్యక్రమాల నడుమ గ్రామ వీధుల్లో ఊరేగింపు చేపట్టారు. హాజరైన భక్తులకు ఆయల నిర్వహకులు ప్రత్యేక ఏర్పాట్లు కల్పించారు. ఈ కార్యక్రమంలో కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్ స్థానిక నాయకులు, గ్రామపెద్దలు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# పేద విద్యార్థికి ఆర్థిక సహాయం అందజేత

**ప్రతిభ కలిగిన పేద విద్యార్థులకు సహకారం అందిస్తాం**

**మిత్రమండలి ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం అందజేత**

**మాజీ డిసిసిబి చైర్మన్ ముత్తవరపు పాండురంగారావు**



**కోదాడ టౌన్ ,మార్చి 14 (ప్రజా జ్యోతి):** ప్రతిభ కలిగిన పేద విద్యార్థులకు ఆర్థిక సహాయం అందజేసి అండగా ఉంటామని మాజీ డిసిసిబి మాజీ చైర్మన్ ముత్తవరపు పాండురంగారావు అన్నారు. శుక్రవారం కోదాడ పట్టణం లోని పబ్లిక్ క్లబ్ లో మండల పరిధిలోని కాపుగల్లు గ్రామానికి చెందిన ఇంజనీరింగ్ మూడో సంవత్సరం చదువుతున్న బాలే బోయిన పుల్లయ్య గౌడ్ కూతురు ఉమా కు 20వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని మిత్ర మండలి సభ్యులతో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదరికంలో ఉండి ప్రతిభ కలిగిన విద్యార్థులకు ఎల్లవేళలా తన వంతు సహాయ సహకారాలు అందిస్తా అన్నారు. ఆర్థిక సహాయం అందజేయుటకు మిత్రమండలి సభ్యులు 10000, డాక్టర్ సుభాష్ చంద్రబోస్ 5000, కొల్లు వెంకటగిరి 5000 రూపాయలను అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రావెళ్ల సీతారామయ్య, మేకల వెంకట్రావు, సత్య బాబు, శ్రీనివాసరావు, నరసయ్య, రామారావు,క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు పట్టాభి రెడ్డి, బోల్లు రాంబాబు, ఓరుగంటి రవి, లింగారెడ్డి,తీగల కరుణాకర్, రామారావు, నల్లూరి రవి,నెల్లూరి వెంకటేశ్వర్లు, పసుపులేటి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# భవానినగర్ బాయ్స్ యూత్ ఆధ్వర్యంలో హెూలీ సంబరాలు

**కుల మతాలకు మతసామరస్యానికి ప్రతీక హెూలీ**



**కోదాడ టౌన్ ,మార్చి 14 (ప్రజా జ్యోతి):** కోదాడ పట్టణంలోని భవానినగర్ ముడియాల భరత రెడ్డి వీధిలో భవానినగర్ బాయ్స్ యూత్ ఆధ్వర్యంలో రంగుల హెూలా హెూలీ సంబరాన్ని అంబరాన్ని అంటే విధంగా హెూలీ పండుగను జరుపుకోవడం జరిగింది. హెూలీ జరుపుకోవడం యూత్ సభ్యులకు ఎంతో సంతోషంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఘనంగా నిర్వహించిన హెూలీ సంబరాలలో ప్రతి ఒక్కరు ఆనంద సంతోషాలతో హెూలీ వేడుకలు జరుపుకోవాలని ప్రతి ఒక్కరు సుఖ సంతోషాలతో జీవించాలని అదేవిధంగా హెూలీ పండుగ సందర్భంగా యువత ఆడంబరాలకు గాని యువత వేగంగా బైకులు నడపటం విన్యాసాలు చేయటం వంటివి చేయకుండా ఇంటి వద్ద స్నేహితులు కుటుంబ సభ్యులతో ఉత్సాహంగా పండుగను జరుపుకోవాలని కోరారు. కుల మతాలకు మతసామరస్యానికి ప్రత్యేకగా హెూలీ ప్రతి ఒక్కరు జరుపుకోవాలని అన్నారు. చిన్న పెద్దా అనే తేడా లేకుండా ప్రతి ఒక్కరూ జరుపుకునే పండుగ హెూలీ అని అన్నారు. ఈ కార్యక్రమంలో చిల్లంచర్ల వెంకటేశ్వర్లు,తాటి మురళి, సామినేని రామకృష్ణ,కోట నాగరాజు,ప్రశాంత్, పుల్లయ్య,భవాని నగర్ బాయ్స్ యూత్ సభ్యులు మాతంగి గగన్ తేజ్,తాటి సంజయ్, నిఖిల్, చైతన్య రెడ్డి, భువన,హర్షిత్ గుప్తా,గణేష్, అజీజ్,అఖిల్,ఉదయ్,భవిత్,నవనీత్,కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.